854) నట్టనారాయణి / ఆహిరి

ప|| ఇన్నాళ్ళు నేడనుండెనో యెవ్వరు నెఱగరు | కన్నులయెదుట నేడు గానబడెగాని ||

చ|| యేమి గావలెనో కాని యీపె నీకు నెదురై | మోముకళలుదేరగ మొక్కె నిపుడు |
చేముట్టి యీసతిని జేరి కాగిలించితివి | మీమీచుట్టరికము మేమిదివో కంటిమి ||

చ|| యేవూరోకాని తాను నీ యింటికే వచ్చి బత్తితో | సేవలెల్లా జేసితేను చెలగితివి |
భావమెరిగి గందముపైబూసి నవ్వితివి | దోమటివన మీయిద్దరిపొందులు నేడు గంటిమి ||

చ|| తనపేరేటిదోకాని తగిలి శ్రీవేంకటేశ | చెనకుచు నీపై దాను సేసవెట్టెను |
యెనసితి విటు నన్ను యే నలమేలుమంగను | నినుపులమీ ఇంపులు నేడు నేము గంటిమి ||